క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వాసెల్ల విల్లాస్, శ్రీరాంనగర్ సి బ్లాక్‌లు, వుడ్స్ విల్లాస్, అపర్ణ హైట్స్, శ్రీరాంనగర్ మెయిన్ రోడ్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొత్తగూడ విలేజ్, శ్రీరాంనగర్ ఏ,బి బ్లాక్‌లు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రూ.70 లక్షలతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే సీడీపీ ఫండ్స్ రూ.70 లక్షల ప్రత్యేక నిధులతో కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం చేపడుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వేమన కాలనీ, శంకర్‌నగర్ ఫేజ్ 1, ఫేజ్ 2, న్యూ శంకర్‌నగర్ కాలనీలలో కమ్యూనిటీ హాళ్ళకు స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

జేసీబోస్ నేషనల్ ఫెలోగా హెచ్‌సీయూ ప్రొ.జయానంద



రాయదుర్గం: జేసీబోస్ నేషనల్ ఫెలోగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎం జయానంద ఎంపికయ్యారు. హెచ్‌సీయూలోని సెంటర్ ఫర్ ఎర్త్, ఓషన్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్సెస్ సీనియర్ ప్రొఫెసర్, హెడ్‌గా జయానంద పనిచేస్తున్నారు. సాలిడ్ ఎర్త్ సైన్సెస్‌లో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా జేసీబోస్ నేషనల్ ఫెలోషిప్ లభించింది. ఆయనను పలువురు ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ ప్రతినిధులు అభినందించారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

పటాన్‌చెరు టౌన్: డివిజన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని యాక్సిస్ బ్యాంక్ సమీపంలో జాతీయ రహదారి నుండి పాత మార్కెట్, చేపల మార్కెట్ ముందు వరకు రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతన సీసీ రోడ్డు మంజూరైన సందర్భంగా స్థల పరిశీలన చేశారు.



చందానగర్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్‌లో.. ఎమ్మెల్యే గాంధీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు



జై గణేష్.. జైజై గణేష్

శేరిలింగంపల్లి జోన్ బృందం: వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. గణేషుని నామస్మరణతో కాలనీలు, బస్తీలు మారుమ్రోగుతున్నాయి. ప్రతి గణేష్ మండపం వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో పూజలు, అన్నదానాలు చేస్తున్నారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుంటుండడంతో మండపాల వద్ద సందడి నెలకొంటోంది.

కిటకిటలాడిన గణేష్‌గడ్డ

పటాన్‌చెరు టౌన్: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ గడ్డ దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమం చేశారు. వివిధ రకాల పుష్పాలతో గణనాథుని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గణేష్ గడ్డ ఉత్సవాలలో భాగంగా చివరి రోజు గురువారం జరగనున్న జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సుధీర్‌రెడ్డి తెలిపారు.

వైభవంగా లక్ష్మీ గణపతి హోమం

రాయదుర్గం: గణేష్ నామస్మరణతో గచ్చిబౌలి శివసాయిక్షేత్రం మారుమోగిపోయింది. గణేష్ ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి పర్యవేక్షణలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. గరికతో అలంకారం చేశారు. ఆలయ ప్రాంగణంలో లక్ష్మీ,గణపతి హోమంను అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



గణనాథుడికి పుష్పాలంకరణ



గణేషుడికి గరిక అలంకారం



గోపన్‌పల్లి గోదావరి స్కై అపార్ట్‌మెంట్ గణేషుడి పూజలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



అంజయ్యనగర్‌లో.. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్ తదితరులు



కొండాపూర్ శ్రీనివాస కాలనీలో..

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం



బాక్స్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గాంధీ, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సుమారు రూ.4 కోట్లతో నిర్మించే బాక్స్‌టైప్ డ్రైన్ పనులను ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ మంగళవారం పరిశీలించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయా పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వరదనీటి సమస్య శాశ్వత పరిష్కార దిశగా లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద బాక్స్‌టైప్ డ్రైన్ పనులు చేపడుతున్నామన్నారు. వరద నీటి కాల్వ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈలు శ్రీనివాస్, శ్రీకాంతిని, డీఈ దుర్గాప్రసాద్, ఏఈలు సునీల్, సంతోష్‌రెడ్డి, ఏసీపీ మెహ్రా, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనాలను పరిశీలించిన సీపీ



హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలో గంగారం చెరువు వద్ద ఉన్న కోనేరులో జరుగుతున్న వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని మంగళవారం రాత్రి సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా తీసుకున్న జాగ్రత్తలను మాదాపూర్ డీసీపీ సందీప్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మాదాపూర్ డీసీపీ సందీప్ రావు, అడిషనల్ డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి, మియాపూర్ ఏసీపీ నర్సింహారావు, సీఐ పాలవెల్లి, జీహెచ్ఎంసీ అధికారులు ఉన్నారు.

చాకలి ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తిదాయకం



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని సాకి చెరువుకట్టపై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెత్తందారుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం చాకలి ఐలమ్మ త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు.సాకి చెరువు కట్టపై త్వరలోనే ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, రజక సంఘం పటాన్‌చెరు అధ్యక్షుడు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు బాలరాజ్ ,సభ్యులు మహేష్ రాజు,రమేష్, వెంకటేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహావిష్కరణ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సండే మార్కెట్ ప్రాంగణంలో ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మించిన వీరభద్ర సంఘం, ముదిరాజ్ సంఘం, నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్ యాదవ్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఉపకమిషనర్ వంశీకృష్ణ, సిబ్బంది

చందానగర్ సర్కిల్‌లో..

హఫీజ్‌పేట్ : వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చందానగర్ సర్కిల్ 21 కార్యాలయంలో మంగళవారం ఆమె చిత్రపటానికి ఉపకమిషనర్ వంశీకృష్ణ పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే వైద్యశిబిరాలు

● మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్

గచ్చిబౌలి: అధికారం ఉన్నా లేకున్నా ప్రజా సేవ చేస్తామని మాజీ ఎమ్మెల్యే, సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.భిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం అంజయ్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్‌తో కలిసి ఆయన ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్, రాధాకృష్ణ, చంద్రశేఖర్ యాదవ్, చెన్నయ్య, సంతోష్, రేఖ, సరోజ రెడ్డి, మేరీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ ఎం.భిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్